**BLUE PRINT FOR TELUGU – ANDHRA (007) FOR THE ACEDEMIC YEAR 2021 -22**
**AS PER THE NOTES & ORDERS GIVEN BY CBSE.**

# CLASS - X: 2021-22. TEXT BOOK TELUGU DIVVELU – 2

## TERM – I

**BLUE PRINT**

**CLASS – X** **MAX MARKS - 40** **TIME: 90 MTS**

**1.అన్ని ప్రశ్నలు బహుళైచ్ఛిక (MCQ) ప్రశ్నలు.**

**2.ప్రతి ప్రశ్నకు ఒక (1) మార్కు కేటాయించబడినది.**

**3.మొత్తం 50 ప్రశ్నలు – 40 మార్కులు ( internal choice )**

| వ.సం ఖ్య | బోధనాంశములు/ పాఠ్యాంశములు | బహుళైచ్ఛిక ప్రశ్నలు | ప్రశ్నల సంఖ్య | మొత్తం మార్కులు |
|---|---|---|---|---|
| 1 | SECTION -- A<br>అపరిచిత గద్యాంశము | బహుళైచ్ఛిక ప్రశ్నలు | 5 (5×1 =5) | 5మా |
| | పరిచిత గద్యాంశము (ఇవ్వబడిన సిలబస్ లోని గద్య పాఠముల నుండి) | బహుళైచ్ఛిక ప్రశ్నలు | 5 (5X1=5) | 5మా |
| 2 | SECTION -- B<br>వ్యాకరణాంశాములకు ప్రశ్నలు (ఇవ్వబడిన వ్యాకరణ సిలబస్ నుండి) | బహుళైచ్ఛిక ప్రశ్నలు ( అన్ని విభాగాలలో internal choice ) | 18 (12X1= 12)<br>సంధులు ( మూడు ప్రశ్నలు రెండు ప్రశ్నలకు జవాబులు వ్రాయాలి )<br><br>ఛందస్సు ( మూడు ప్రశ్నలు రెండు ప్రశ్నలకు జవాబులు వ్రాయాలి )<br><br>అలంకారాలు ( మూడు ప్రశ్నలు రెండేంటికి మాత్రమే జవాబులను వ్రాయాలి )<br><br>సమాసాలు ( మూడు ప్రశ్నలు రెండింటికి మాత్రమే జవాబులను వ్రాయాలి )<br><br>జాతీయాలు వాటికి సరైన అర్థం లేదా వాక్యప్రయోగం గుర్తించాలి ( మూడుప్రశ్నలు | 12 మా<br><br>2 × 1 = 2<br><br>2 × 1 = 2<br><br>2 × 1 = 2<br><br>2 × 1 = 2<br><br>2 × 1 = 2 |

| | | | | |
|---|---|---|---|---|
| | | | రెండింటికి మాత్రమే జవాబులను గుర్తించాలి )<br><br>సామెతలు అర్థం తెలపాలి ( మూడు ప్రశ్నలు రెండింటికి మాత్రమే జవాబులను గుర్తించాలి ) | 2 × 1 = 2 |
| 3. | SECTION -- C<br>సాహిత్య విభాగము<br>(ఇవ్వబడిన సిలబస్ లోని గద్య, పద్య పాఠములు, ఉపవాచకముల నుండి) | బహుళైచ్ఛిక ప్రశ్నలు<br>(nternal choice ) | 22<br>గద్యభాగ ప్రశ్నలు 6<br>5 ప్రశ్నలకు జవాబులు వ్రాయాలి<br><br>పద్యభాగ ప్రశ్నలు 6<br>5 ప్రశ్నలకు జవాబులు వ్రాయాలి<br><br>ఉపవాచకం ( రామాయణం) 6 ప్రశ్నలు<br>5 ప్రశ్నలకు జవాబులు రాయాలి<br><br>గద్య, పద్యాభాగ సందర్భాల పై ప్రశ్నలు 4<br>3 ప్రశ్నలకు జవాబులు వ్రాయాలి.<br><br>మొత్తం ప్రశ్నలు<br>50 | 18 మా<br><br>5 × 1 = 5<br><br>5 × 1 = 5<br><br>5 × 1 = 5<br><br>3 × 1 = 3<br><br>మొత్తం మార్కులు<br>40 |

**SAMPLE QUESTION PAPER FOR TELUGU – A. P (007) FOR THE ACEDEMIC YEAR 2021 -22**
**AS PER THE NOTES & ORDERS GIVEN BY CBSE.**

# CLASS - X: 2021-22. TEXT BOOK TELUGU DIVVELU – 2

## TERM – I

**CLASS – X** **MAX MARKS - 40** **TIME: 90 MTS**

---

**1.అన్ని ప్రశ్నలు బహుళైచ్ఛిక (MCQ) ప్రశ్నలు.**

**2.ప్రతి ప్రశ్నకు ఒక (1) మార్కు కేటాయించబడినది.**

**3.మొత్తం 50 ప్రశ్నలు – 40 మార్కులు.**

## భాగము – ఎ (10 మార్కులు)

### అపరిచిత , పరిచిత గద్యాంశములకు చెందిన ప్రశ్నలు

**I ) ఈ క్రింది గద్యాంశమును చదివి క్రింద ఇవ్వబడిన ప్రశ్నలకు జవాబులు గుర్తించండి. 5 × 1 = 5**

జీవితము, పర్యావరణాల అనుబంధం ప్రగాఢమైనది. సమస్త ప్రాణికోటి జీవితం పర్యావరణంపై ఎంతగానో ఆధారపడి ఉంటుంది. మన శరీరం, బుద్ధి, శక్తియుక్తులు, అనేక విశిష్ట లక్షణాలన్నీ పర్యావరణం మూలనే రూపుదిద్దుకొని, వృద్ధిచెంది, సుస్థితిని పొందుతున్నాయి. నిజానికి ప్రాణికోటి జీవనం, పర్యావరణం ఎంత సన్నిహితంగా ఉంటాయంటే, ఆ రెండింటి పరస్పర సుస్థితి తప్పనిసరి.

మానవులకు జీవాన్ని ప్రసాదించి, పరిపోషించేందుకు ప్రకృతి మనకు అనుగ్రహించిన రక్షణకవచమే పర్యావరణం. ప్రకృతి వనరులే పర్యావరణకు మూలకందం. అడవులు, నేల, కొండలు, నదులు, నీటి ఊటలు, ఎడారులు, విశాలమైన బయళ్లు, లోయలు, రంగు రంగు పక్షులు, జంతువులు, పరిశుద్ధజలాలతో నిండిన నదులు, ప్రవాహాలు ప్రకృతిలో సమృద్ధిగా నెలకొని ఉన్నాయి. వీటితోపాటు సుగంధవాయు వీచికలు, ప్రాణశక్తినిచ్చే వర్షాలను కురిపించే మేఘాలతో ప్రకృతి వనరులు నిండి ఉన్నాయి. మానవాళికి ఐశ్వర్యాభివృద్ధులను, మనశ్శాంతిని ప్రకల్పించేందుకు సంతులితమైన పర్యావరణాన్ని ప్రకృతే అనుగ్రహిస్తుంది. అయితే ప్రకృతి యొక్క ఈ సమతుల్యత క్రమేపి దెబ్బతింటున్నది. ఆశ్చర్యమేమిటంటే మానవులు ప్రకృతి ప్రసాదించిన వనరులను ముందుచూపు లేకుండా అనాలోచితంగా దోచుకోవడం వల్ల పర్యావరణ వ్యవస్థ మొత్తం తన సమతుల్యతను కోల్పోతున్నది. ఇందువల్ల వందలాది సంవత్సరాల మునుపటి మంచుయుగం పునరావృత్తం కావటమో, ఉత్తర దక్షిణ ధృవాలలోని దట్టమైన మంచుపొరలన్ని కరిగిపోయి పట్టణాలను, అడవులను, పర్వతాలను, జంతు జాలాన్ని, క్రిమికీటకాలను విధ్వంసకర తరంగాలు ముంచెత్తివేసే ప్రమాదం పొంచి ఉన్నది.

వాతావరణ కాలుష్యం, సమతుల్యత లేకపోవడం అన్న దుస్థితులు మనమే చేజేతులా చేసిన అకృత్యఫలాలని చెప్పాలి. ఈ సమతుల్యతా లోపం వల్ల భూ వాయు జల శబ్దకాలుష్యాలూ ఏర్పడుతున్నాయి. వాతావరణ కాలుష్యం వల్ల ఊపిరితిత్తుల వ్యాధులు, గుండె జబ్బులు, ఉదర రోగాలు, చూపు, వినికిడి తగ్గిపోవడం, మానసిక ఆందోళనలు, ఒత్తిడి మూలాన సంభవించే ఇతర వ్యాధులు కలుగుతాయి. భూమిపై మానవాళి మనుగడ నిమిత్తం ప్రకృతికి, జీవజలానికి మధ్య ఒక చక్కని సమతుల్యత, సమన్వయం సాధింపబడాలని మనందరికీ తెలుసు. భూమి సమస్తం పైరుపొలాలతో నిండిపోకుండా ఉండేందుకు శాకాహారులైన జంతువులు ఆవశ్యకమవుతాయి. ఆ జంతువుల సంఖ్యను నియంత్రించేందుకు మాంసభుక్కులైన జంతువులుండటం వల్ల సమతుల్యత సాధింపబడుతున్నది.

ప్రశ్నలు.

1) పర్యావరణం వల్ల ఏ ఏ అంశాలు రూపుదిద్దుకుని వృద్ధిచెందాయి ?

అ ) మన శరీరం , బుద్ధి ఆ ) సమస్త ప్రాణికోటి జీవితం ఇ ) శక్తియుక్తులు ఈ ) పై వన్నీ

2 ) పర్యావరణం కు మూలకందం అనదగినవి ఏవి ?

అ ) ప్రకృతివనరులు ఆ ) మానసిక ఆందోళన

ఇ.) పరిశుద్ధజలాలతో నిండిన నదులు ఈ ) అ , ఇ

3 ) మానవుని అకృత్యాలకు ఫలితం ఏమిటి ?

అ ) భూమి సమస్త పైరు పొలాలతో నిండడం ఆ ) ప్రకృతికి, జీవజలాలకి సమతుల్యత ఉండటం.

ఇ ) సమతుల్యత లోపించడం ఈ) పరిశుద్ధజలాలు

4 ) వాతావరణ సమతుల్యత లేక పోవడం వల్ల కలిగే అనర్థాలు ఏవి ?

అ ) భూ కాలుష్యం ఆ ) వాయు కాలుష్యం ఇ ) వాతావరణ కాలుష్యం ఈ ) పై వన్నీ

5 ) ' మూలకందం ' ----- ఈ జాతీయానికి అర్థం రాయండి.

అ ) ప్రధాన లోపం ఆ ) ప్రధాన ఆధారం ఇ ) ప్రముఖ దినం ఈ ) ప్రాముఖ్యత లోపించడం.

**II ) క్రింది గద్యాంశమును చదివి ఇచ్చిన ప్రశ్నలకు సరైన జవాబును ఎన్నుకొని గుర్తించుము 5×1= 5**

తూర్పుగోదావరి జిల్లా మామిడికుదురు గ్రామంలో పేద దళిత కుటుంబంలో జన్మించాడు. అస్పృశ్యత ప్రబలంగా ఉన్న నాటి కాలంలో ఎన్నో వ్యయప్రయాసలకోర్చి విద్యానభ్యసించాడు. మహాత్మాగాంధీ , డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ బోధనాలతో ప్రభావితుడై అస్పృశ్యతను తన కలం ద్వారా రూపుమాపాలని తలచిన మేధావి డాక్టర్ బోయి భీమన్న. వీరు స్వాతంత్రోద్యమంలో క్విట్ ఇండియా ఉద్యమంలో పాలుపంచుకున్నాడు. కొంత కాలం జర్నలిస్టుగా.పనిచేశారు. 1940 - 45

మధ్యకాలంలో ఉపాధ్యాయవృత్తిని చేపట్టారు. 1978 నుండి 1984 వరకు రాష్ట్ర శాసనమండలి సభ్యునిగా ఉన్నారు.

ఈయన 11వ ఏటనుండే రచనలు చేశారు. ఈయన ' పాలేరు ' ఎంతోమంది పేదలు , దళితకుటుంబాలలోవెలుగు నింపింది. చాలా మంది తల్లిదండ్రులు తమ పిల్లలను పాలేరుతనం మాన్పించి పాఠశాలల్లో చేర్చారు.' పాలేరు ' నాటకం స్ఫూర్తితో విద్యనభ్యసించి ఉన్నత పదవులు అధిష్టించిన పేదలు , దళితులు ఎందరో ఉన్నారు. గుడిసెలు కాలిపోతున్నాయి , ఉశారులు , జానపదుని జాబులు , రాగవైశాఖి , పిల్లీశతకం , ధర్మంకోసం పోరాటం మొదలగు రచనలు చేశారు.

ఇతని ' గుడిసెలు కాలిపోతున్నాయి ' రచనకు 1975లో సాహిత్య అకాడమీ అవార్డు లభించింది. ఆంధ్రవిశ్వవిద్యాలయం వారి కళాప్రపూర్ణ అనే బిరుదు రూపంలో గౌరవ డాక్టరేట్ పొందారు. భారతప్రభుత్వం ఈయనను 1973లో పద్మశ్రీ , 2001లో పద్మభూషణ్ తో సన్మానించింది.

ప్రశ్నలు

6 ) భీమన్నగారి సాహిత్య అకాడమీ అవార్డు పొందిన రచన ఏది ?

అ ) రాగవైశాఖి ఆ ) జానపదునిజాబులు

ఇ ) గుడిసెలు కాలిపోతున్నాయి ఈ ) పిల్లీశతకం

7 ) కళాప్రపూర్ణ అనే బిరుదు ఎవరు ఇస్తారు ?

అ ) భారత ప్రభుత్వం ఆ ) సాహిత్య అకాడమీ

ఇ ) ఆంధ్రవిశ్వవిద్యాలయం ఈ ) రాష్ట్రప్రభుత్వం

8 ) వీరిని భారతప్రభుత్వం ఏ బిరుదునిచ్చి సత్కరించింది ?

అ ) డాక్టరేట్ ఆ ) పద్మభూషణ్ ఇ ) సాహిత్య అకాడమీ ఈ ) కళాప్రపూర్ణ

9 ) " రూపుమాపు " ---------- ఈ జాతీయానికి అర్థం

ఆ ) ఒక రూపాన్ని ఇవ్వడం ఆ ) ఒక రూపాన్ని మార్చడం

ఇ ) కనబడకుండా చేయడం ఈ ) కనిపించేలా చేయడం

10 ) పేదల , దళితుల కుటుంబాలలో వెలుగు నింపిన భీమన్నగారి రచన ఏది ?

అ )గుడిసెలు కాలిపోతున్నాయి అ ) జానపదుని జాబులు

ఇ ) పాలేరు ఈ ) ఉశారులు

## భాగము -- బి (12 మార్కులు)

**ఈ క్రింది వ్యాకరణాంశములకు అడిగిన విధంగా సరైన జవాబులు గుర్తించుము 12×1=12**

**III ) ఈ క్రింది వానిలో రెండు ప్రశ్నలకు సరైన జవాబు గుర్తించుము (సంధులు) 2 × 1 = 2**

11 ) " ఈ కార్యము కర్తృవాచి మువర్ణకమునకు కలుగదు " -------- ఈ సూత్ర ఉదాహరణ ఏది

అ ) ఖర్చుపెట్టి ఆ ) హయముపడియె ఇ ) విశిధపఱచు ఈ ) అ , ఇ

12) సంస్కృతంతో సమాన మైన శబ్దాలు

అ ) తెలుగు శబ్దాలు ఆ ) తద్భవ శబ్దాలు ఇ ) తత్సమ శబ్దాలు ఈ ) సంస్కృత శబ్దాలు

13 ) " కర్మధారయమమున మువర్ణకమునకు ' పుంపులగు " ---- ఈ సూత్రం ఉదాహరణ ?

అ ) మెరుపుకల ఆ ) గెలుపుగుర్రం ఇ ) కలుపుమొక్క ఈ ) ద్వారపుతోరణం

**IV ) ఛందస్సుకు చెందిన ఈ క్రింది వానిలో రెండు ప్రశ్నలకు సరైన జవాబులు గుర్తించుము. 2 × 1 = 2**

" రాన మనస్సు శాంతి గొనె, రాను భ వత్ కమనీయ కాంతి సొ "

14 ) పై పద్యపాదం లో గణాలు ఏవి?

అ) స ,భ ,ర ,న ,మ ,య ,వ ఆ ) భ, ర , న , భ , భ ,ర ,వ

ఇ ) న, జ, భ, జ, జ, జ, ర. ఈ ) మ , స , జ , స , త ,త ,గ

15 ) పై పద్యపాదం యతి ఎన్నో అక్షరం ?

అ ) 11 వ అక్షరం ఆ ) 13 వ అక్షరం ఇ ) 10 వ అక్షరం ఈ ) 12 వ అక్షరం

16 ) వృత్త పద్య లక్షణాలేవి?

అ) యతిప్రాసలు ఉండాలి ఆ) అక్షర నియమం ఉంటుంది.

ఇ) నాలుగు పాదాలు ఉండాలి. ఈ) పైవన్నీ సరైనవే

**V) సమాసములకు చెందిన ఈ క్రింది ప్రశ్నలలో రెండు ప్రశ్నలకు జవాబును గుర్తించి వ్రాయుము.**

**2 × 1 = 2**

17 ) పూర్వపదము సంఖ్యావాచకంగా ఉత్తర పదము నామవాచకంగా ఉన్న సమాసం ఏది?

అ) రూపక సమాసం. ఆ)ద్వంద్వ సమాసము

ఇ)ద్విగు సమాసం ఈ)బహువ్రీహి సమాసం

18 ) "దేహాత్ములు" సమాసము రాయండి ?

అ) రూపక సమాసం ఆ)ద్వంద్వ సమాసము.

ఇ)బహువ్రీహి సమాసము ఈ)పైవేవీ కాదు

19 ) ద్వంద్వసమాసం అనేది ........

అ) ఉత్తర పదార్థ ప్రధానమైనది ఆ ) ఉభయ పదార్థ ప్రధానమైనది

ఇ) అన్య పదార్థ ప్రధానమైనది ఈ ) పూర్వ పదార్థ ప్రధానమైనది.

**VI ) అలంకారములకు చెందిన ప్రశ్నలలొ రెండు ప్రశ్నలకు జవాబులను గుర్తించుము . 2 × 1 = 2**

20 ) నల్ల కలువల జంట నుండి వాడి బాణాలు వెలువడుతున్నాయి.

ఇందులో ఏ అలంకారం ఉంది.

అ.) ఉపమాలంకారం ఆ.) క్రమాలంకారం ఇ ) అతిశయోక్తి ఈ ) అర్థాంతరన్యాసాలంకారం

21 ) ఉపమాలంకారం ఉదాహరణ గుర్తించండి

అ) గిరి నొక్క కేల ఎత్తెన ట కృష్ణుడు చత్రము భాతి

ఆ ) శమంతకమణి వేయి సూర్య బింబము ల పగిది వెలుగొందినది

ఇ ) రుద్రమదేవి శత్రువులపై చండిక వలె విరుచుకుపడ్డది

ఈ ) పైవన్నీ సరైనవే

22 ) ఉపమానమును మరుగుపరచి ఉపమేయమును మాత్రమే వర్ణించుట ఇందులో ఏ అలంకారం ఉంది.

అ) ఉపమాలంకారం ఆ) క్రమాలంకారం ఇ) అతిశయోక్తి ఈ ) రూపకాలంకారం

**VII .) ఈ క్రింది జాతీయాలలో రెండింటికి సరైన అర్థం గుర్తించుము 2 × 1 = 2**

23 ) కొమ్ములుతిరిగిన

అ ) నేర్పువహించిన ఆ ) గర్వంకలిగిన ఇ ) కొంపముంచిన ఈ ) కోరిక నెరవేరిన

24 ) చెవికోసుకును

అ ) చూడటానికి ఇష్టపడు ఆ ) వినుటకు ఇష్టపడు ఇ ) మౌనంగా ఉండు ఈ ) చెవిటివాడు

25 ) ఉత్సవవిగ్రహం :

అ) కాలక్షేపం ఆ) ప్రాధాన్యంలేనివ్యక్తి ఇ) మిక్కిలిసుకుమారమైన ఈ) నిష్ప్రయోజనం

**VIII ) ఈ క్రింది సామెతలలో రెండింటికి సరైన అర్థం గుర్తించుము** **2 × 1 = 2**

26 ) ' ఆడలేక మద్దెల ఓడన్నట్లు '

అ ) తన సమర్థతను చెప్పుకోవడం

ఆ ) తన అసమర్థతను వేరే వారి పైకి నెట్టడం

ఇ ) ఇతరుల సమర్థతను తనదిగా చెప్పడం

ఈ ) పైవేవి కావు

27 ) ' ఎద్దు పుండు కాకికి ముద్దు '

అ ) ఒకరి బాధ ఇంకొకరికి ఆనందం

ఆ ) ఒకరి బాధ మరొకరికి ఆనందం కాదు

ఇ) ఒకరి కష్టం అందరికీ కష్టమే

ఈ ) పైవన్నీ.

28 ) అయ్యవారు వచ్చేదాకా అమావాస్య ఆగుతుందా

అ) కాలం ఎవరికోసం ఆగదు

ఆ)ఏవిధంగానైనా దోషం

ఇ) బలం పుంజుకొనుట

ఈ) ప్రాణులకు భోజనం అవసరం

## <u>భాగం -- సి. (18 మార్కులు)</u>

**పద్య, గద్య, ఉపవాచకములకు చెందిన ప్రశ్నలకు అడిగిన విధంగా జవాబులు వ్రాయుట.**

**18 × 1 = 18**

**VIII ) ఈ క్రింది గద్యభాగ ప్రశ్నలలో ఐదు ప్రశ్నలకు ఇచ్చిన జవాబుల్లో సరైన దానిని గుర్తించండి.5×1=5**

29 ) అమరావతిలో కాలచక్ర పరివర్తనం నిర్వహించినది ఎవరు?

అ ) వేంకటాద్రి నాయుడు ఆ ) దలైలామా ఇ ) శ్రీ కృష్ణ దేవరాయలు ఈ ) బుద్ధుడు

30 ) జానపదుని జాబు పాఠ్యభాగ కవి ఎవరు?

అ ) గడియారం వేంకట శేషశాస్త్రి.

ఆ ) బోయి భీమన్న

ఇ ) బి. ఆర్. అంబేద్కర్

ఈ ) బోయపాటి రామన్న

31) ప్రపంచ శిల్పసంపదలో అమరావతి శిల్పాలు అత్యున్నత శ్రేణిలో ఉన్నాయని నిరూపించినది ఎవరు?

అ ) ఫెర్గుసన్ ఆ ) మెకంజి ఇ ) అసాహిషింబున్ ఈ ) హ్యూయాన్ సాంగ్

32 ) రూపాయల గుణకారం లెక్క చెబుతున్నప్పుడు తల్లి ఎవరి పక్షాన వాదించింది?

అ ) కవి పక్షాన ఆ ) తమ్ముడు పక్షాన ఇ ) చెల్లెలి పక్షాన ఈ ) అన్న పక్షాన

33 ) బోయి భీమన్న ఏ రచనకు సాహిత్య అకాడమీ అవార్డు లభించింది?

అ ) జానపదుని జాబులు ఆ ) రాగవైశాఖి ఇ ) గుడిసెలు కాలిపోతున్నాయి ఈ ) పాలేరు

34 ) అమరావతిని రాజధానిగా చేసుకుని పరిపాలించిన తొలి చక్రవర్తులు ?

అ ) పల్లవులు ఆ ) శాతవాహనులు ఇ ) ఇక్ష్వాకులు ఈ ) చాణిక్యులు

**IX ) పద్యభాగ ప్రశ్నలలో ఐదు ప్రశ్నలకు సరైన జవాబులు గుర్తించండి 5 × 1 = 5**

35 ) సోన దేవుడు పుణ్యస్త్రీ ని ఎక్కడి నుండి బందీగా తెచ్చాడు ?

అ ) బీజాపురం ఆ ) మీర్జాపూర్ ఇ ) జమలాపురం ఈ ) ధర్మవరం

36 ) " దేవా! భక్త చింతామణి! " ఈ మకుటం గల శతకం రాసింది ఎవరు ?

అ ) ఏనుగు లక్ష్మణకవి ఆ ) తరిగొండ వెంగమాంబ

ఇ ) వడ్డాది సుబ్బరాయకవి ఈ ) మారన వెంకయ్య.

37) పులస్త్యబ్రహ్మ సంతానము ఎవరు ?

అ ) శివాజీ మహారాజు ఆ ) రావణబ్రహ్మ ఇ ) సోన్ దేవుడు ఈ) యవనదేశపు సర్దారు

38 ) యమధర్మరాజు పాశాన్ని ఎదిరించినది ఎవరు?

అ ) సీత ఆ ) సుమతి ఇ ) సావిత్రి ఈ ) అనసూయ

39 ) " అవధాన పంచానన " అనే బిరుదు గల కవి ఎవరు?

అ ) బోయి భీమన్న ఆ ) గడియారం వేంకట శేషశాస్త్రి.

ఇ ) శ్రీ కృష్ణ దేవరాయలు ఈ ) పరవస్తు చిన్నయసూరి.

40 ) ఎవరి వద్దకు గుట్టుగా సంపదలు వచ్చి చేరును?

అ ) దొంగతనం చేసేవారికి ఆ ) వ్యాపారం చేసేవారికి

ఇ ) దీనులకు అన్నం పెట్టేవారికి. ఈ ) ఇతరులను మోసంచేసే వారికి

**X ) ఉపవాచకమునకు చెందిన ఈ క్రింది ప్రశ్నలలో ఐదు ప్రశ్నలకు జవాబులు గురించుము 5 × 1 = 5**

41 ) రామాయణానికీ గల ఇతర పేర్లను రాయండి

అ ) పౌలస్త్య వధ ఆ ) సీతాయాశ్చరితం మహత్ ఇ ) పై రెండు ఈ ) పైవేవీ కాదు

42 ) సుమంత్రుని సలహా ప్రకారం అశ్వమేథయాగం చేయడానికి దశరథుడు ఏ మహర్షిని పిలిపించాడు?

అ ) విశ్వామిత్ర మహర్షి ఆ ) ఋష్యశృంగ మహర్షి ఇ ) అగస్త్య మహర్షి ఈ ) నారద మహర్షి

43 ) లక్ష్మణుడు పర్ణశాల ఎక్కడ నిర్మించాడు?

అ )  పంపా సరస్సు తీరాన   ఆ ) తమసా నది తీరాన   ఇ ) సరయు నది తీరాన ఈ )  పంచవటిలో

44 ) అగస్త్య మహర్షి శ్రీరామునికి ఏమి బహూకరించాడు?

అ )  అక్షయతూణీరాలు   ఆ ) తన తపశ్శక్తి నంతా   ఇ ) తపఃఫలాన్నంతా ఈ ) వజ్రవైడూర్యాలు

45 ) " రామో విగ్రహవాన్ ధర్మ: సత్యధర్మ పరాక్రమ: అన్న మాటలు మహర్షి వాల్మీకి ఎవరితో పలికించాడు?

అ ) వశిష్ఠుడు   ఆ ) కుంభకర్ణుడు   ఇ ) మారీచుడు   ఈ ) విశ్వామిత్రుడు

46 ) ఋష్యశృంగుడు ఎవరి కుమారుడు ?

అ )  విశ్వామిత్రుడు   ఆ ) విభాండక మహర్షి   ఇ )  అగస్త్య మహర్షి   ఈ ) నారద మహర్షి

**XI ) ఈ క్రింది వానిలో మూడు ప్రశ్నలకు అడిగిన విధంగా జవాబులు ఇవ్వండి.   3 × 1 = 3**

47 )  " నీ యెడ దోసంగుల్ లేమి భావించితిన్ "   సందర్భం తెలపండి.

అ) నిన్ను దోసిళ్ల పై నడిపిస్తానని శివాజీ  యవనదేశపు స్త్రీతో పలికిన సందర్భం.

ఆ) హైందవ పూజను స్వీకరించమని ఆమెను శివాజీ కోరిన సందర్భం.

ఇ) శివాజీ  సోన్ దేవుని వైపు తిరిగి తెలిపిన సందర్భంలోనిది.

ఈ) పైవేవీ కాదు.

48)  " యాశ్రీ తానెన్ని యుగంబులుండగలదో "  కవి , పేరు గ్రహింపబడిన గ్రంథం ఏది?

అ) భాస్కర శతకం  -  మారన వెంకయ్య .   ఆ ) కాళహస్తీశ్వర శతకం  - ధూర్జటి

ఇ ) సుమతీ శతకం - బద్దెన .   ఈ ) దాశరథీ శతకం  - రామదాసు

49 ) " దారిద్ర్యము సర్వశూన్యము . ఈ మాటలు ఎవరు, ఎవరితో ఏ సందర్భంలో అన్నారు?

అ) తన సర్వస్వం కోల్పోయిన హిరణ్యకుని చూసి చూడాకర్ణుడు

ఆ) హిరణ్యకుని వృత్తాంతం విన్న మంధరకము

ఇ) చూడకర్ణుని ఇంట ఉండరాదని హిరణ్యకుడు తనలో తాను

ఈ) మూషికం వల్ల కలుగు ఉపద్రవాన్ని వీణాకర్ణునికి వివరిస్తూ చూడకర్ణుడు.

50 ) సత్కార్యములన్ చేయగా అనువౌ బుద్ధి యొసంగుమీ ప్రజకు దేవా!" కవి , పేరు గ్రహింపబడిన గ్రంథం ఏది?

అ) భాస్కర శతకం  -  మారన వెంకయ్య .   ఆ ) కాళహస్తీశ్వర శతకం  - ధూర్జటి

ఇ ) భక్త చింతామణి - వడ్డాది సుబ్బారాయ కవి   ఈ ) దాశరథీ శతకం  - రామదాసు.

***